# క్షుధిత పాషాణాలు

## రవీంద్రనాథ్ ఠాకూర్

నేను జూనాగఢ్‌లోని ఉద్యోగాన్ని వదిలేసి, హైదరాబాద్‌లో నిజాం ప్రభుత్వంలో చేరినప్పుడు పిన్నవయస్కుణ్ని. దృఢశరీరుణ్ని కావటం గమనించి, నన్ను మొదట్లో 'బరీచ్'లో ప్రత్తి శిస్తు వసూలుచేయడానికి నియమించారు.

బరీచ్ చాలా రమణీయమైన ప్రదేశం. నిర్జనపర్వతశ్రేణికి దిగువుగా పెద్దపెద్ద అడవుల మధ్యనుంచి సుస్తానది గులకరాళ్ల గలగలల దారిన-అడుగడుగుకీ మెలికలు తిరుగుతూ, ఆరితేరిన నర్తకిలాగా త్వరితగతి నృత్యంతో సాగిపోతూవుంటుంది.

సరిగ్గా ఆ నది ఒడ్డునే రాళ్లతో కట్టిన నూటయాభై మెట్లుగల ఎత్తయిన మిట్టమీద పాలరాతితో కట్టిన భవనం-పర్వతపాదప్రదేశం చెంత, ఒంటిగా నిలచివుంటుంది.

ఇంచుమించు రెండువందల యాభైయేళ్ల క్రితంరెండవ షా మహమ్మద్ ఈ నిర్జనప్రదేశంలో భోగవిలాసాల కోసం ఆ భవనాన్ని కట్టించాడు. అప్పుడక్కడి స్నానశాలల్లోని జలయంత్రాల్లోంచి ఘుమఘుమలాడే పన్నీరు చిమ్ముతుండేది.

ఆ పన్నీటితుంపురుల చల్లని ఏకాంతభవనం మధ్య, నున్నటి పాలరాతి అరుగులమీద కూర్చుని, తమ సుకోమలనగ్న పదపల్లవాలను సరస్సులోని నిర్మలజలరాశిలోకి చాచి, యౌవనంలో వున్న పారశీకరమణులు-స్నానానికి ముందు శిరోజాలను జార్చుకుని, ఒళ్లో సితార్‌లు పెట్టుకుని ద్రాక్షతోటల 'గజల్స్' పాడుతూండేవారు.

ఇప్పుడు ఆ జలయంత్రాలూ ఆడటం లేదు. ఆ పాటలూ లేవు. పాలరాతి గచ్చుమీద శుభ్రచరణాల సుకుమార ఆఘాతాలూ సోకటం లేదు. ఇప్పుడిది ఏకాంతవాసవ్యథితులూ, సహచారిణీవిహీనులైన మాలాంటి మహసూల్ కలెక్టర్లకు సువిశాలమైన శూన్యనివాసస్థానమైపోయింది.

కాని ఆఫీసులోని ముసలి గుమాస్తా కరీంఖాన్ నన్నీ భవనంలో వుండవద్దని పదేపదే వారించాడు. "కావాలంటే పగటిపూట వుండండి. కాని ఎప్పుడూ కూడా రాత్రులు మాత్రం ఇక్కడ గడపకండి" అని చెప్పాడు. నేనతని మాటను నవ్వుతూ ఎగరగొట్టేశాను.

నౌకర్లు కూడా-"పగలల్లా యిక్కడ పని చేసుకోండి. కాని రాత్రులు యిక్కడ వుండకండి" అని చెప్పారు. "సరే, అలాగే" అన్నాను నేను. ఈ భవనానికి ఎంత చెడ్డపేరు వుందంటే రాత్రులు దొంగలుకూడా ఇక్కడ అడుగు పెట్టడానికి సాహసించరట!

మొదట్లో వచ్చినప్పుడు ఈ పరిత్యక్త పాషాణభవనంలోని నిర్జనత ఏదో భయంకరమైన బరువును నా గుండెమీద పెట్టినట్లుండేది. నేను వీలైనంత ఎక్కువసేపు బయటనే వుంటూ, విరామం లేకుండా పనిచేసుకుని రాత్రి భవనానికి చేరుకుని అలసిపోయి వుండటంతో నిద్దరోతూవుండేవాణ్ని.

కాని, వారమైనా గడవకముందే ఒక అపూర్వమైన ఆ భవనవ్యామోహం క్రమక్రమంగా నన్ను ఆవహించసాగింది. అప్పటి నా స్థితి వర్ణించడం కష్టం. ఆ మాటను ఇతరులచేత విశ్వసింపచెయ్యటం కూడా కష్టమే!

ఈ భవనమంతా సజీవవస్తువులా నన్ను ఏదో తన జఠరస్థమైన మోహరసంతో కాస్త కాస్తే జీర్ణం చేసుకోసాగింది.

ఈ భవనంలో అడుగుపెట్టగానే ఈ ప్రక్రియ ప్రారంభమైందనుకుంటాను. కాని నేను మొదట ఈ సచైతన్యలక్షణాలను అనుభూతిలోకి తెచ్చుకున్ననాటి సంగతి నాకు స్పష్టంగా జ్ఞాపకముంది.

సూర్యాస్తమయానికి కొంచెం ముందు-నేనా నది ఒడ్డున రేవులో క్రింద ఓ వాలుకుర్చీ వేసుకుని కూర్చున్నాను. అప్పుడు సుస్తానది ఎండిపోతూ పోతూవుంది. అద్దరి ఇసుకతిన్నెలు ఈ సాయంత్రపు నీరెండకు బంగరురంగు తాల్చి మిలమిలలాడుతున్నాయి.

ఇటువైపున మెట్లదిగువున, అట్టే లోతులేని స్వచ్ఛమైన నీటిలో గులకరాళ్లు మిలమిల మెరుస్తున్నాయి. ఆ రోజున ఎక్కడా గాలి లేదు. దగ్గరలోని ఈ కొండమీది వనతులసి, పుదీనా, మరువపువనాల సువాసనలు నిశ్చలాకాశాన్ని మత్తిల్లజేస్తున్నాయి.

సూర్యుడు కొండకొన చాటున ఒరిగిపోగానే పగటి రంగస్థలం మీది ఒక పెద్ద నీడతెర పడిపోయింది. ఇక్కడ కొండలు కొంచెం అడ్డుండటం మూలంగా సూర్యాస్తమయసమయంలో చీకటివెలుగుల విలీనదృశ్యం ఎక్కువసేపు స్థిరంగా వుండదు. గుర్రమెక్కి ఒక్కసారి అలా తిరిగివద్దామని, లేద్దామనుకుంటున్నా. ఇంతలో మెట్లమీద అడుగుల సవ్వడి విన్పించింది. వెనక్కి తిరిగి చూశాను. ఎవ్వరూ లేరు.

శ్రవణేంద్రియభ్రమ అనుకుని మళ్లీ తిరిగి కూర్చోగానే-ఎంతోమంది గుంపుగా మెట్లమీది నుంచి నీళ్లలోకి పరుగెడుతున్నట్లు, ఒక్కసారిగా ఎన్నో అడుగుల ధ్వనులు విన్పించాయి. కొంచెం భయంతోపాటు నా సర్వావయవాల్లోనూ ఒక అపూర్వమైన గగుర్పాటు కలిగింది.

నా ఎదురుగా ఎలాంటి ఆకృతీ లేనప్పటికీ -ఈ వేసవి సాయంత్రవేళ ఉల్లాసంతో ఉక్కిరిబిక్కిరవుతున్న యువతులు కొందరు సుస్తానదిలో స్నానాలు చేయడానికి దిగుతూన్నట్లు మనస్సుకు ప్రత్యక్షంగా కన్పిస్తున్నట్లు తోచింది.

ఆ సంజవేళ నిశ్శబ్దంగా వున్న పర్వతప్రాంతంలో, నదీతీరాన, నిర్మానుష్యంగా వున్న ఆ భవనంలో ఎక్కడా సవ్వడి లేకపోయినప్పటికీ నేను మాత్రం-సెలయేటి ధారల్లాంటి కుతూహలభరితమైన పరిహాసాలతో స్నానాభిలాషిణులు ఒకర్ని ఒకరు త్రోసుకుంటూ నా ప్రక్కనుంచే వెడుతూన్న సవ్వడిని స్పష్టంగా వినగలిగాను. నన్ను వారు గమనించినట్లే లేదు. నాకు వారు ఎలా అదృశ్యులో, వారికి నేనూ అలాగే అదృశ్యుణ్ని.

నది ఇదివరకులాగే నిశ్చలంగానే వుంది. కాని నాకు మాత్రం-అట్టే లోతులేని 'స్వచ్ఛతోయా' నీరు ఎన్నో గాజుల గలగల చేతుల తాకిడికి కలసిపోతున్నట్లూ, నవ్వులతో కేరింతలతో ఆ నేస్తురాండ్రు ఒకరిమీద ఒకరు నీళ్లు చిందకొట్టుకుంటున్నట్లూ, ఈతలు కొడుతున్న

పడుచుల పాదాల తాకిడికి నీటిబిందువులు గుప్పిటితో ముత్యాలు ఎగజిమ్మినట్లు పైకి చిందుతున్నట్లూ స్పష్టంగా తెలుస్తూనేవుంది.

నా గుండెలో ఏదో దడ పుట్టుకురాసాగింది. అది భయం మూలంగానో, ఆనందం మూలంగానో, కుతూహలం మూలంగానో సరిగ్గా చెప్పలేను. నాకదంతా సరిగ్గా చూడాలని తహతహ కలగసాగింది. కాని చూడటానికి ఎదుట ఏమీలేదు. సరిగ్గా చెవి ఒగ్గి వినేట్లయితే వాళ్లు మాట్లాడుకునేవన్నీ స్పష్టంగా వినిపిస్తాయని ఆశ కలిగింది.

కాని తీరా శ్రద్ధగా చెవి ఒగ్గితే, అడవిలోని కీచురాళ్ల రొదలు వినిపించాయి. నల్లటి తెర నా ముందు వ్రేలాడుతున్నట్లు తోచింది. భయంభయంగా ఆ తెరను ఒక మూల పట్టుకుని, పైకి ఎత్తి చూశాను. అక్కడ పెద్ద సభ తీరివుంది. కాని కారుచీకట్లో ఏమీ కన్పించలేదు.

హఠాత్తుగా ఉక్కనంతా పోగొట్టుతూ ఒక గాలి తరగ వచ్చి తగిలింది. నిశ్చలంగా వున్న సుప్తానదిలోని నీళ్లు చూస్తూచూస్తూవుండగానే అప్సరసల కేశదామాల్లాగా కుంచితమైనాయి. సంజెనీడలు అలుముకున్న అడవిప్రదేశం మర్మరధ్వనులు సల్పుతూ, ఏదో పీడకలలోనుంచి మేల్కొన్నట్లుంది.

స్వప్నమనండి-సత్యమనండి, రెండువందల యాభై సంవత్సరాల అతీతకాలంలో నుంచి ప్రతిఫలితమై, నా ఎదుట అవతరించిన అదృశ్యమరీచిక రెప్పపాటులో చటుక్కున అంతర్హితమైపోయింది.

నా మీది మీదినుంచి దేహవిహీనద్రుతగమనంతో, ధ్వనివిహీనకలహాస్యాలతో పరుగులెత్తుకుంటూ సుప్తానదిలోకి పోయిదూకిన మాయావినులు-మళ్లీ తడిచెంగులు పిండుకుంటూ నా ప్రక్కనుంచి తిరిగి వెళ్లలేదు. గాలికి వాసన ఎగిరిపోయినట్లు-ఒక్క వసంతపునిట్టూర్పుతో వారలా ఎగిరిపోయారు.

నేను ఒంటరిగా వుండటం హఠాత్తుగా కనిపెట్టి, కవితాదేవి అమాంతం నా భుజాల మీదికెక్కి కూర్చుందా అన్న సంశయం కలిగింది నాకు. నేనేదో ప్రతిశిస్తు వసూలు చేస్తూ పాటుపడి బ్రతికేవాణ్ని ఈ సర్వనాశిని నన్ను లొంగదీసుకోవాలనే వచ్చివుంటుంది.

బాగా సుష్టుగా భోంచెయ్యాలని అనుకున్నాను. కడుపు ఖాళీగా వుంటేనే అనారోగ్యకరమైన అన్నిరకాల మొండిజబ్బులూ వచ్చి పట్టుకుంటాయి. నా వంటవాణ్ని పిలిచి, అపరిమితమైన నేతితో తయారై, మసాలావాసనతో ఘుమఘుమలాడే సిసలైన మొఘలాయీ భోజనం పురమాయించాను.

మర్నాడు ఉదయం-జరిగిన వ్యవహారమంతా పరమహాస్యాస్పదంగా తోచింది. ఎంతో ఉల్లాసంతో దొరలాగా గడ్డిటోపీ పెట్టుకుని, స్వయంగా బండి తోలుకుంటూ నా దర్యాప్తు పనిమీద వెళ్లాను.

ఆ నాడు మూడునెలల రిపోర్టు వ్రాయవలసిన రోజు కావటంవల్ల వస్తుతః ఆలస్యంగా రావాల్సింది కాని సంజెపడిపోకముందే, నాకేమిటో భవనం వైపు లాగుతున్నట్లు తోచింది. ఎవరు లాగారో చెప్పలేను.

ఆలస్యం చెయ్యటం మంచిది కాదనిపించింది. అందరూ నాకోసం వేచివుంటారని అనిపించింది. రిపోర్టు అసంపూర్తిగా వదిలేసి, గడ్డిటోపీ నెత్తిన పెట్టుకుని, సంజెపొగలతో-దట్టమైన చెట్లనీడలతో ఆవరించుకుని వున్న నిర్జనమార్గాన్ని, నా రథచక్రాల కిరకిరలతో ఉలిక్కిపడేట్లు చేస్తూ, చీకటిగా వుండే ఆ కొండమీది నిస్తబ్ద విశాలభవనానికి వచ్చి చేరుకున్నాను.

మెట్లపైన ఎదురుగా వుండే హాలు చాలా పెద్దది. మూడువరుసలుగా వుండే పెద్దపెద్ద స్తంభాలమీద, పై కప్పు అంతా నగిషీలు దిద్ది చెక్కిన శిల్పాలతో నిండివుంటుంది. ఈ విశాలమైన హాలు తన గంభీరమైన శూన్యంతో రాత్రింబవళ్లు బావురుమంటూవుంటుంది. ఆ రోజున సంజె పడేముందు ఇంకా దీపం వెలిగించి పెట్టలేదు.

తలుపు త్రోసుకుని, నేనా హాలులోకి అడుగుపెట్టగానేఅక్కడ ఏదో పెద్ద విప్లవం రేగినట్లూ-ఏదో హఠాత్తుగా సభ చాలించి, అందరూ నలుగువైపులా వున్న గుమ్మాల్లోంచీ, కిటికీల్లోంచీ, వరండాల్లోంచీ ఎటువడితే అటు పత్తా దొరక్కుండా పారిపోయినట్లూ అనిపించింది నాకు.

నాకెక్కడా ఏమీ కనబడకపోవటంతో నివ్వెరపోయి చూస్తూ నిలబడిపోయాను. ఒక విధమైన ఉద్వేగంతో శరీరమంతా గగుర్పొడిచింది. ఏదో చాలాకాలం క్రితం అయిపోగా మిగిలిన తలనూనెలూ, అత్తర్లూ, నాజూకువాసనలూ నా నాసాపుటాలకు సోకటం మొదలెట్టాయి.

నేను దీపాలు లేని, మనుషులు లేని విశాలభవనంలో, పురాతన రాతిస్తంభాల వరుసల నిలబడి, జలయంత్రాల్లోంచి జలజలలాడుతూ నీళ్లు పాలరాతి గచ్చుమీద పడుతున్న సవ్వడి వినగలిగాను.


సితార్ల మీద మ్రోగుతున్న స్వరమేదో సరిగ్గా తెలుసుకోలేకపోయాను. ఒకచోట స్వర్ణాభరణశింజితాలూ, ఒకచోట నూపురనిక్వాణాలూ, మధ్యమధ్య జాములను సూచించే తామ్రఘంటారావాలూ!

అతిదూరాన నౌబత్ రాగాలాపనలూ, గాలికి ఊగుతున్న స్ఫటికదీపతోరణాల ధనధనధ్వనులూ, వరండాల్లో పంజరాల్లో వున్న బుల్‌బుల్‌పిట్టల పాటలూ, తోటలోని పెంపుడు సారసాల రొదలూ-నా చుట్టూ ప్రేతలోకపు రాగధ్వనులను సృష్టించసాగాయి.

నన్నొక విధమైన మోహం ఆవరించింది. జగతిలో ఈ అదృశ్య అగమ్య అవాస్తవసంఘటన మాత్రం ఏకైకసత్యమనీ, ఇంక తక్కిన సమస్తమూ ఒట్టి ఎండమావి అనీ అనిపించసాగింది.

నా ముస్లిం నౌకరు-వెలిగించిన ఒక కిరోసిన్ లాంప్ చేతపుచ్చుకుని, గదిలోకి వచ్చాడు. అతడు నే పిచ్చివాణ్నని అనుకున్నాడో ఏమో తెలియదుకాని, తక్షణమే నాకు-నేను అని స్ఫురణకు వచ్చింది.

అంతేకాదు, ప్రపంచం లోపలకానీ, వెలుపల కానీ-నిరాకారాలైన జలయంత్రాలు నిత్యమూ నీళ్లు చిమ్ముతూవుంటాయో లేదో, కంటికి కనిపించని ఏ వ్రేళ్ల తాకిడికైనా మాయసితార్ల మీద అంతులేని రాగాలన్నీ ధ్వనిస్తాయో లేదో, అది మన




మహాకవులు, మహాకవిపుంగవులే చెప్పగలగాలి!

కాని నేను మాత్రం బరీచ్ మార్కెట్లో ప్రత్తిపన్ను వసూలుచేస్తూ, నెలకు నాలుగువందల యాభై జీతం తెచ్చుకుంటూ వుండేవాణ్నే అన్నమాట మాత్రం అక్షరాలా నిజం!

అప్పుడు నేను మళ్ళీనాకు అంతకు పూర్వక్షణంలో ఆవరించిన మోహాన్ని తలపులోకి తెచ్చుకుని, కిరోసిన్ దీపం వెలుగుతున్న కాంప్ టేబిల్ ముందు పత్రిక ముఖానికి అడ్డుపెట్టుకుని, సరదాగా నవ్వుకోటం మొదలెట్టాను.

వార్తాపత్రిక చదివి, మొఘలాయీ భోజనం ఆరగించి, ఓ మూలనున్న చిన్నగదిలో-దీపం ఆర్పేసుకుని పడుకున్నాను. నాకు ఎదురుగా తెరిచివున్న కిటికీలోంచి-చుట్టూ చీకటి-కీకారణ్యంగా వున్న ఆరావళీపర్వతాలపై నుంచి అత్యుజ్జ్వలమైన నక్షత్రమొకటి సహస్రకోటియోజనాల దూరంలోని ఆకాశంలోంచి ఈ చిన్న క్యాంపుకాట్‌మీద పడుకునివున్న శ్రీయుత మహసూల్ కలెక్టర్‌ని కన్నార్పకుండా చూస్తూవుంది.

దీనికి నేను కుతూహలాన్నీ, విస్మయాన్నీ




పొందుతూ ఎప్పుడు నిద్రపోయానో చెప్పలేను. ఎంతసేపు పడుకున్నానో అదీ తెలియదు.

చటుక్కున ఎప్పుడో, ఉలిక్కిపడి లేచాను. గదిలో ఏదైనా పెద్ద చప్పుడైందా అంటే లేదు. పోనీ ఎవరైనా గదిలో ప్రవేశించారా అంటే అదీ కనబడలేదు. అంధకారావృతమై వున్న ఆరావళీపర్వతాల పైన వున్న అనిమేషనక్షత్రం అస్తమించింది. కృష్ణపక్ష క్షీణచంద్రుని గ్రుడ్డివెన్నెల అనధికారసంకోచం మూలంగా, దిగులుగా కిటికీలోంచి లోపల ప్రవేశిస్తోంది.

ఎవరూ కనబడలేదు. అయినా ఎవరో నన్ను మెల్లిగా కదుపుతున్నట్లు తోచింది. నేను నిద్ర లేవగానే ఆ వ్యక్తి ఏం మాట్లాడకుండా కేవలం తన ఉంగరాల ఐదువ్రేళ్ల సైగలతో అతిజాగ్రత్తగా తన వెంటరమ్మని ఆదేశిస్తున్నట్లు తోచింది.

నేనేమీ అలికిడి కానీయకుండా లేచాను. వస్తుతః శతకక్ష్యామయశూన్యమయం, నిద్రితధ్వని-జాగరితప్రతిధ్వనిమయమైన ఆ విశాలభవనంలో నేనువినా ఎవరూ లేరు. అయినప్పటికీ అడుగడుక్కీ ఎక్కడెవరు లేస్తారో అని భయం వెయ్యసాగింది. ఆ భవనంలో, చాలా గదులు తాళాలు వేసేవుంటాయి. నేను ఆ గదుల్లోకెప్పుడూ వెళ్లనుకూడా లేదు.

ఆ రాత్రి అడుగుల అలికిడి కానివ్వకుండా ఊపిరి బిగబట్టుకుని, అదృశ్యంగా వుండి ఆ ఆహ్వానిస్తున్న ఆమె వెంట ఎక్కడి నుంచి ఎక్కడికి వెడుతున్నానో యిప్పుడది స్పష్టంగా చెప్పలేను. ఎంతో ఇరుకుగా వున్న చీకటిదారులూ, ఎన్నో పెద్దపెద్ద వరండాలూ, నిస్తబ్ధంగా వున్న ఎన్ని పెద్దపెద్ద గృహాలూ, గాలి ఆడని ఎన్ని రహస్యద్వారాలూ దాటి వెళ్లటం మొదలెట్టానో-దానికి అంతే లేదు.

నా అదృశ్యదూతికను కళ్లతో చూడకపోయినప్పటికీ ఆమె రూపం నా మనస్సుకు అగోచరంగా లేదు. ఆ రమ్యరమణి, వదులుగా వున్న పొడుగుచేరులోంచి, పాలరాతితో చేసినట్లున్న దృఢమైన నున్నటిచెయ్యి కనిపిస్తోంది. తల దగ్గర్నుంచి ముఖం మీదికి సన్నటి వస్త్రఆవరణ పడుతోంది. నడుము పట్కాకు ఒక వంకరకత్తి వ్రేలాడుతోంది.

అరేబియన్ నవలలోని వెయ్యిన్నొక్కరాత్రులలోంచి ఒక రాత్రి, నవలాప్రపంచం లోంచి ఇవాళ ఇక్కడికిలా ఎగిరివచ్చిందా అనిపించింది. నేనేదో చీకటి రాత్రివేళ నిద్రామగ్నమైవున్న బాగ్దాద్‌లోని దీపాలారిపోయిన ఇరుకుసందు దారిన విఘ్నభూయిష్ఠమైన సంకేతస్థలానికి వెడుతున్నట్లుంది.

చివరికి నా దూతిక ఒక నీలపువరదా యెదుట చటుక్కున ఆగి క్రిందికేదో సైగ చేసి చూపించింది. క్రింద ఏమీ లేదు. కానీ భయంతో నా గుండెలోని రక్తం స్తంభించిపోయింది. ఆ వరదాముందు క్రింద నేలమీద బంగారు జరీపువ్వుల సిల్కుదుస్తులు ధరించిన భయంకరమైన ఒక నీగ్రో కొజ్జా-ఒర నుంచి తీసిన కత్తి ఒళ్లో పడేసుకుని, కాళ్లు రెండూ బారచాచుకుని, కూచుని కునికిపాట్లు పడుతున్నాడు. దూతిక చటుక్కున అతడి కాళ్లు రెండూ ఎత్తి వరదాకి ఒకప్రక్కగా తప్పించివేసింది.

క్రిందినుంచి పారశీకపు తివాచీలు పరిచివున్న గదిలోని కొంతభాగం మాత్రం కనిపించింది. సింహాసనం మీద యెవరు కూర్చునివున్నారో కనిపించలేదు. కేవలం కింజల్కపురంగు వదులు పాయ్‌జామా క్రింద జరీపాదరక్షలు ధరించిన రెండు సుకుమారపాదాలు-గులాబీరంగు మఖమల్ పరిచిన పాదపీఠం మీద అలసటగా పెట్టివుండటం మాత్రం కనిపించింది.

బల్లమీద ఒక ప్రక్క నీలపురంగు స్ఫటికపాత్రలో కొన్ని ఆపిల్సు, నాగతాళిపండ్లు, కమలాలు, పెద్ద ద్రాక్షపళ్లు గుత్తులు అమర్చివున్నాయి. వాటిప్రక్కన రెండు చిన్న పానపాత్రలు-బంగరురంగు మదిరతో వున్న గాజుపాత్ర ఒకటి-అతిథి కోసం పెట్టివున్నాయి. గది లోపల్నుంచి-మత్తెక్కించే ఒక అపూర్వమైన సువాసనాధూమం వచ్చి నన్ను విహ్వలుణ్ని చేసింది. నేను దడదడలాడుతున్న గుండెతో ఆ కొజ్జా చాచిన కాళ్లను దాటి వెళ్లబోతుండగా అతడు ఉలిక్కిపడి లేచాడు. అతడి ఒళ్లో వున్న కత్తి క్రింద గచ్చుమీద పడి చప్పుడైంది.

హఠాత్తుగా ఒక కఠోరమైన ఛీత్కారం విని ఉలిక్కిపడి చూశాను. నేను నా క్యాంప్‌కాట్ మీద ఒళ్లంతా చెమటలు క్రమ్మి కూర్చునివున్నాను. వేకువవేళ కృష్ణపక్ష ఖండచంద్రుడు-జాగరణ చేసిన రోగిలాగా పాలిపోయివున్నాడు. మా పిచ్చి మెహరాలీ అతడి దైనందినపు అలవాటు ప్రకారం తెలతెలవారుతూన్న సమయంలో జనమెవరూ లేని దారిన "తప్పుకో, తప్పుకో!" అని హెచ్చరికగా అరుస్తూ తిరుగుతున్నాడు.

ఈ విధంగా నా అరేబియన్ నవలలోని ఒకరాత్రి అకస్మాత్తుగా ముగిసింది. కాని ఇంకా వెయ్యిరాత్రులు మిగిలేవున్నాయి.

నా పగటివేళలతో రాత్రులకు పెద్ద వైరుధ్యం ఏర్పడింది. పగలు అలసిపోయిన శరీరంతో నా పనులు చూసుకునేందుకు వెళ్లేవాణ్ని. ఒట్టికలలతో నిండిన మాయలమారి రాత్రిని తిట్టుకుంటూ వుండేవాణ్ని. మళ్లీ సాయంత్రమయ్యేసరికి, నా

పగటి కార్యభారబంధపు అస్తిత్వం అత్యల్పమైనదనీ, మిథ్య అనీ, హాస్యాస్పదమైనదనీ అనిపించేది.

సాయంత్రం కాగానే నేనొక మైకపువలలో చిక్కుకుని విహ్వాలుణ్నయ్యేవాణ్ని. కొన్ని వందల యేళ్ల క్రిందటి ఏదో ఒక అలిఖితఇతిహాసంలోని అపూర్వవ్యక్తినైపోతూ వుండేవాణ్ని.

అప్పుడిహ విదేశీపాట్టికోటు, ఒంటికంటుకుని వుండే ప్యాంటూ నాకు బాగుండేవి కావు; వదులు వదులు పైజమా, పల్చటి పొడుగైన సిల్కులాల్చీ, జరీపూలు కుట్టిన చేతుల్లేని చిన్న పట్టుకోటు, ఎర్రటి మఖమల్ టోపీ ధరించి, రంగు చేతిరుమాలకు అత్తరు రాచుకుని, యెంతో ముచ్చటగా ముస్తాబయేవాణ్ని.

ఇహనప్పుడు సిగరెట్ వదిలేసి, పన్నీటితో నిండువలయాలు చుట్టుకుని వుండే పొడుగాటి హుక్కాకాడ పట్టుకుని, ఒత్తయిన మెత్తవున్న పెద్దకుర్చీలో కూర్చునిఆ రాత్రికేదో అపూర్వప్రేయసీసమాగమం కోసం తహతహలాడిపోతూ సంసిద్ధుడినై వుండేవాణ్ని.

తర్వాత ఇంక చీకట్లు బాగా క్రమ్ముకువస్తున్నకొద్దీ యెంతటి విచిత్రాద్భుతసంఘటన జరుగుతూవుండేదో నేను వర్ణించలేను.

సరిగ్గా ఏదో ఒక బ్రహ్మాండమైన కథలోని కొన్ని చిరిగిన పుటలు ఆకస్మిక వసంతవాయువులు, ఈ విశాలభవనంలోని విచిత్రపుగదుల్లోకి వచ్చిపడి, యెగురుతూ తిరుగుతూండేవి. కొంతదూరం వరకు పట్టుదొరికేవి. తర్వాత ఇంకవాటి అంతం ఎక్కడో కనిపించేది కాదు. అనుసరిస్తూ రాత్రంతా గదిగదికీ తిరుగుతూండేవాణ్ని.

ఈ ఖండస్వప్న సుడిగుండం మళ్లీ ఒక్కొక్కప్పుడు హీనా సువాసనలు, ఒక్కొక్కప్పుడు సితార్ధ్వనులు, ఒక్కొక్కప్పుడు సురభి జలశీకరమిశ్రితవాయుతరంగాల మధ్య ఒక నాయిక తటిల్లతలాగా క్షణక్షణానికీ తళుక్కుంటూ మెరవటం చూసేవాణ్ని.

కాళ్లకు కింజల్కపురంగు పైజమా, అరుణకాంతులీనే కోమలచరణాలకు కొనలు వంకర తిరిగిన జరీపాదరక్షలు, వక్షస్సుకు బంగరుదారాల పూలు కుట్టిన బిగువైన కంచుకం, తలమీద ఎర్రటిటోపీ, ఆ టోపీ మీదినుంచి జలతారు జాలరు ఆమె శుభ్రలలాటాన్నీ, కపోలాన్నీ ఆవేష్టించివుండేది.

ఆమె నన్ను పిచ్చివాణ్ని చేసేసింది. నేను ఆమెనే అనుసరిస్తూ, ప్రతిరాత్రీ నిద్రారసాతలరాజ్యంలో జటిలపథసంకులమైన స్వప్నమాయాపురి మధ్య వీథీవీథికీ-కక్ష్యకక్ష్యకీ పరిభ్రమిస్తూవుండేవాణ్ని.

ఒకానొక రోజున సాయంత్రం పెద్ద నిలువుటద్దానికి రెండువైపులా రెండు దీపాలు వెలిగించి, యెంతో శ్రద్ధాసక్తులతో 'షాహజాదా'లాగా ముస్తాబు చేసుకుంటున్నా.


ఈ సమయంలో హఠాత్తుగా అద్దంలో నా ప్రతిబింబం ప్రక్కన ఒక్కక్షణం ఆ మబ్బుసుందరి ఛాయ పడటం చూశాను. రెప్పపాటు వ్యవధిలో మెడను విలాసంగా తన నల్లటి విశాలనేత్రాలను సుగభీరవేదనాభరిత రసోద్దీపితదృష్టులను వరపి, సరససుందర బింబాధరంపై అస్ఫుటభాష సాభాసగా సూచించి, లలితనృత్యంతో యౌవనవికసితమైన తన తనువల్లరిని త్వరితగతిని ఊర్ధ్వాభిముఖంగా ఆవర్తితం చేసి, క్షణంలో వాంఛావేదనావిభ్రమాల చిరునవ్వుల జల్లులను, మేనితొడవుల వెలుగురవ్వలను కురిపింపజేస్తూ అద్దంలోనే అంతర్హితురాలైంది.

గిరికావనంలోని సౌరభాలన్నీ కలసి చుట్టుకుంటూ చుట్టుకుంటూ ఓ పెద్ద గాలివిసురు వచ్చి, నా రెండు దీపాలనూ ఆర్పివేసేవి. నేను నా అలంకరణనంతా మానేసుకుని, ఆ ముస్తాబుగదిలో విడిచి, నిశ్చలంగా పడుకుని, గాఢనిద్రలో మునిగిపోయేవాణ్ని.

ఒకనాడు సాయంత్రం నేను గుర్రమెక్కి అలా తిరిగివద్దామనుకున్నాను. నన్ను యెవరు నివారించసాగారో తెలియదు. కానీ ఆ నాడు నివారణను లెక్కచెయ్యలేదు. ఒక చిలక్కొయ్యను నా దొరటోపీ-పాట్టికోటు తగిలించివున్నాయి. వాటిని తీసుకుని ధరించబోతున్నాను.

ఇంతలో సుస్తానదిలోని ఇసుకతో, ఆరావళి కొండలమీది ఎండుటాకులతో ఒక పెద్ద సుడిగాలి వచ్చి నా కోటునూ, దొరటోపీనీ యెగరకొట్టుకుపోయింది. అంతేకాదు, ఒక తీయనినవ్వుల కిలకిలలు ఆ గాలిలో తిరుగుతూ తిరుగుతూ, కౌతుకపు ఆవరణలన్నిటినీ ఆఘాతపరుస్తూ, క్రమక్రమంగా సప్తమస్థాయికి హెచ్చి, సూర్యాస్తలోకప్రాంతంలో విలీనమైపోయాయి.

ఆ నాడింక గుర్రమెక్కి వెళ్లటం జరగలేదు. ఆ మర్నాటి నుంచి సరదాగా వుండే ఆ కోటు, దొరటోపీ ధరించటం మానుకున్నాను.




ఓ మూలనున్న పక్కమీద, గగుర్పొడిచిన శరీరంతో కళ్లు మూసుకుని పడుకునువుండేవాణ్ని.

నా చుట్టూవున్న వాతావరణంలోని-ఆ ఆరావళీగిరికుంజరాల్లోని వివిధపరిమళాలలో-ఎన్నో అనురాగసంజ్ఞలూ, ఎన్నో చుంబనాలూ, ఎన్నో కోమలకరస్పర్శలూ-ఆ నిభృతాంధకారాన్ని నిబిడీకృతం చేస్తూ పరిభ్రమిస్తున్నట్లుండేవి.

నా చెవులకెన్నో కలగుంజనలు వినిపించేవి. నా నుదుటిమీద సుగంధనిశ్వాసలు సోకేవి. నా చెక్కిళ్లకు మృదుసౌరభరమణీయమైన ఉపరిచేలాంచలం ఒకటి మాటిమాటికీ వచ్చి తగులుతుండేది. మెల్లిమెల్లిగా మోహావేశ అయిన సర్పిణి మత్తెక్కించే తన ఆవేష్టనంతో నా సర్వాంగాలనూ బంధించేది. నేనొక పెద్ద నిట్టూర్పు


మళ్లీ ఆ నాడు అర్ధరాత్రి-పక్కమీద లేచికూర్చుని, ఎవరో కుమిలికుమిలి గుండెలు పగిలిపోయేలా ఏడవటం విన్నాను. ఏదో నా మంచం క్రింద-నేల క్రింద-ఈ బృహత్ప్రాసాదపు పాషాణభిత్తి అడుగున చీకటి గోరీలోనుంచి ఏడుస్తూ "నీవు నన్ను ఉద్ధరించి తీసుకెళ్లు-కఠోరభ్రాంతి, గంభీరనిద్ర, నిష్ఫలస్వప్నాల ద్వారాలన్నిటినీ పడగొట్టి-నీవు నన్ను గుర్రమెక్కించుకుని, నీ గుండెకదిమి పట్టుకుని, అడవుల్లోంచి కొండలమీది నుంచి, నదులను దాటించి, సూర్యరశ్మి సోకే మీ ఇంటికి తీసుకెళ్లు. నన్ను ఉద్ధరించు" అని మొర పెట్టుకుంటున్నట్లున్నారు.

నేనెవర్ని? నేనెలా ఉద్ధరించను? ఆవర్తితమూ, పరివర్తితమూ అవుతూవున్న ఈ స్వప్నవాహిని

నుంచి-మునిగిపోతున్న కామినీసుందరిని నేను ఏ ఒడ్డుకు తీసుకువెళ్లి చేర్చగలను? నువ్వు యెప్పుడుండినదానవు? ఎక్కడ వుండినదానవు? ఓ దివ్యరూపిణీ! నువ్వు ఏ చల్లటి సెలయేటి గట్టున, ఖర్జూరపు పొదరిళ్ల నీడన, ఇల్లూ, వాకిలీ లేని ఏ ఎడారి స్త్రీ ఒడిలో జన్మించావు? నిన్ను ఏ అరబ్బు బందిపోటు దొంగ పూతీగె నుంచి త్రుంచిన మొగ్గలాగా తల్లిఒడిలో నుంచి లాక్కుని విద్యుద్గామినియైన అశ్వంమీద యెక్కించుకుని, కాలిపోతున్న ఇసుకయెడారి దాటించి, ఏ రాచనగరిలోని బానిసవిపణిలో విక్రయించటానికి తీసుకెళ్లాడు?

అక్కడ ఏ పాదుషా గులాం-లజ్జాభయాలు తొంగిచూస్తున్న నవవికసితమైన నీ యౌవనశోభను చూసి, బంగారునాణాలు లెక్కించి యిచ్చి, సముద్రం దాటించి, నిన్ను బంగరువల్లకిలో యెక్కించుకుని, ప్రభుభవనంలోని అంతఃపురంలో ఉపహారంగా ఇచ్చాడు? అక్కడి ఆ చరిత్ర ఏమిటి?

ఆ సారంగీసంగీతాలు, నూపురాల నిక్వణాలూ 'షిరాజ్' బంగరురంగు మందిరంలో మధ్యమధ్య




కత్తుల తళతళలు, హాలాహలజ్వాలలు! కటాక్షాఘాతాలు! ఎంత అపరిమితైశ్వర్యం! ఎంత శాశ్వతకారాగారం? ఇరువైపులా ఇద్దరు దాసీలు ముంజేతి గాజుల వజ్రాలతో మిరుమిట్లు గొలిపిస్తూ వింజామరలు వీస్తున్నారు. షహెన్‌షా పాదుషా శుభ్రచరణసన్నిధిని మణిముక్తఖచితాలైన పాదుకల దగ్గర దొర్లుతున్నావు? బయట ద్వారం దగ్గర యమకింకరుని వంటి నీగ్రో దేవదూతలా ముస్తాబు చేసుకుని కత్తి పట్టుకుని నిలబడివున్నాడు!

తర్వాత రక్తకలుషితమైన, ఈర్ష్యావేనిలమైన, కూటచక్రమయమైన ఆ భీషణోజ్జ్వల ఐశ్వర్యప్రవాహంలో కొట్టుకొని పోయిపోయి, ఎడారిలోని పుష్పగుచ్ఛానివైన నువ్వు ఏ నిష్ఠురమృత్యువు ఒడిలో ఒరిగిపోయావ్? లేదా ఏ అతినిష్ఠురమైన మహిమాన్వితస్థానాని కెగిరిపోయావ్?

ఈ సమయంలో ఆ పిచ్చి మెహరాలీ "తప్పుకో, తప్పుకో, అంతా అబద్ధంఅంతా అబద్ధం!" అని అరిచాడు. తేరిపారచూశాను -తెల్లవారిపోయింది. బంట్రోతు టపాలో వచ్చిన ఉత్తరాలు తీసుకొచ్చి నా చేతికిచ్చాడు. వంటవాడు వచ్చి, సలాంచేసి, "ఇవాళ యే భోజనం తయారుచెయ్యమంటారు?" అని అడిగాడు.

"వద్దు. ఇంక ఈ భవనంలో వుండటం లేదు" అన్నాను నేను. ఆ రోజునే నా సామాన్లన్నీ తీసుకుని, ఆఫీసువున్న యింటికి వెళ్లాను. ఆఫీసులోని ముసలి గుమాస్తా కరీంఖాన్ నన్నుచూసి చిరునవ్వు నవ్వాడు. నేనతడి నవ్వుకు కొంచెం కోపగించుకుని, సమాధానమేమీ చెప్పకుండా పని చేసుకోసాగాను.

సాయంత్రమవుతున్నకొద్దీ అన్యమనస్కుణ్ని కావటం మొదలెట్టాను. 'వెంటనే ఎక్కడికో వెళ్లిపోవాలి' అని అనిపించసాగింది మనస్సులో. ప్రత్తిలెక్కలు పరీక్షించే పని కేవలం అనావశ్యకమైనదిగా తోచింది. నిజాం అధికారపదవి కూడా నాకేమంత యెక్కువైనదిగా తోచలేదు. నా చుట్టూ నడుస్తున్న, తిరుగుతున్న, శ్రమిస్తున్న, ఫలిస్తున్న వర్తమానం అంతా అంతా నాకు దీనంగా, అర్థవిహీనంగా, హీనాతిహీనంగా తోచింది.

నేను కలం విసిరిపారేసి, పెద్ద బైండు బుక్కు రపీమని మూసేసి, తక్షణమే నా గుర్రపుబండెక్కి పరుగెత్తాను. గుర్రపుబండి గోధూళివేళకు దానంతటదే ఆ పాషాణభవనద్వారం దగ్గరకు వెళ్లి ఆగింది. గబగబా మెట్లెక్కి భవనంలోకి వెళ్లాను.

ఇవాళంతా నిస్తబ్ధంగా వుంది. చీకటిగదులు ఏదో కోపం తెచ్చుకుని, బుంగమొహాలు పెట్టుకున్నాయి. పశ్చాత్తాపంతో నా హృదయం ఉద్వేలితం కాసాగింది. కానీ నా పశ్చాత్తాపం ఎవరికి వ్యక్తం చెయ్యను? ఎవరి దగ్గర క్షమాపణ కోరను? ఎంత ఆలోచించినా తోచలేదు. నేను శూన్యహృదయంతో చీకట్లో గదిగదికీ తిరగటం మొదలెట్టాను. ఒక వాద్యయంత్రం ఏదైనా తీసుకుని, యెవరినైనా ఉద్దేశించి, 'హే వహ్నా! నిన్ను విడిచిపెట్టి పారిపోదామని ప్రయత్నించిన పతంగం మళ్లీ మరణించటానికని వచ్చింది. ఈసారికి దాన్ని క్షమించు, దాని రెండు రెక్కలను దగ్ధం చెయ్యి; మసి చేసేసెయ్!' అని పాడదామని బుద్ధిపుట్టసాగింది.

హఠాత్తుగా పైనుంచి నా నుదుటిమీద రెండు కన్నీటిచుక్కలు పడ్డాయి. ఆ నాడు ఆరావళి కొండలపైన కారుమబ్బులు దట్టంగా క్రమ్ముకున్నాయి. చీకట్లు అలముకునివున్న అడవి, సుప్తానదిలోని నల్లటినీరు ఏదో పెద్ద ఉపద్రవాన్ని ఎదురుచూస్తూ ఉగ్గపట్టుకున్నట్లున్నాయి కదలకుండా.

అంతలోనే మళ్లీ స్థల జల ఆకాశాలు చటుక్కున ఒక్కసారి కంపించిపోయాయి. ఉన్నట్టుండి మెరపుకోరలు చాచుకుని పెనుతుఫాను కట్లు త్రెంచుకున్న పిచ్చివాడిలాగా-ఎంతో దవ్వునవున్న దారీడొంకా లేని అడవి నడుమనుంచి బొబ్బలెట్టుకుంటూ పరుగెత్తుకొచ్చింది. ఆ విసురులో శూన్యంగా వున్న భవనంలోని పెద్దపెద్ద గదుల గుమ్మాలు కొట్టుకుని, ఓర్చుకోలేని బాధతో భోరున ఏడవసాగింది.

ఆ నాడు భృత్యులందరూ ఆఫీసు భవనంలోనే వున్నారు. ఇక్కడ దీపం వెలిగించటానికెవరూ లేరు. ఆ మబ్బులు పట్టిన అమావాస్యనాటి రాత్రి, నల్లటి మెరుగుదిద్దినట్లు నిగనిగలాడుతున్న చీకట్లో, నేను స్పష్టంగా గ్రహించగలిగాను. ఒక స్త్రీ మంచంమీది మెత్తని పక్కమీద బోర్లగా పడి, రేగిపోయిన జుట్టును గుప్పిళ్లతో పట్టుకుని పీక్కుంటోంది.

తెల్లటి ఆమె నుదురు పగిలి రక్తం స్రవిస్తోంది. ఒక్కొక్కసారి బిగ్గరగా వెర్రినవ్వు నవ్వుతోంది. ఒక్కొక్కసారి కుమిలికుమిలి వెక్కివెక్కి ఏడుస్తోంది. రెండుచేతులతోటీ రవికెను చించుకుంటూ అనావృతంగా వున్న రొమ్ము బాదుకుంటోంది.

తెరచిన కిటికీల్లోంచి గాలి గర్జిస్తూవస్తోంది. కుండపోతగా వర్షం వచ్చి ఆమె అవయవాలన్నీ తడిపి ముద్ద చేస్తోంది.

రాత్రంతా తుఫానూ తగ్గలేదు, ఏడుపూ ఆగలేదు. నేను నిష్ఫలమైన పరితాపంతో ఆ

**మహార్'దిశ'**

## రాక్షసుడిమీద 'భారం'వేసే వాస్తు

"దేవుడిమీద భారం వేశాం; మాకేమీ ఢోకా లే" దని చాలామంది అంటుంటారు. దేవుడిమీద భారం వేసి ఈశాన్యం బరువు పెంచడం మెందుకు? వాస్తుప్రకారం ఎక్కడ 'భారం' వేయాలో అక్కడ వేస్తే మరింత సేఫ్టీ. 'రాక్షసుడి'మీద భారం వేస్తే బాగా కలిసివస్తుందని వాస్తు శాస్త్రవేత్తలు ఏకగ్రీవంగా చెబుతారు. ఆ రాక్షసుడు ఎవడో కాదు; నిర్రుతి. ఆ నిర్రుతి అధిపతిగా ఉన్నదిక్కే నైర్రుతి. కాబట్టి ఆ రాక్షసుడి నెత్తిన అత్యధికంగా బరువు పడవేస్తే ఆరోగ్యమూ, సౌభాగ్యమూ సమకూరుతాయి. ఎందుకంటే రాక్షసుడు ప్రధానంగా రోగకారకుడు. అన్నట్టు నైర్రుతి అనే రాక్షసస్థానం యజమాని స్థానంకూడా. రాక్షసుడిమీద మనం ఎంత వెయిట్ వేస్తే మన వెయిట్ అంత పెరుగుతుంది. దాన్ని 'తేలిక' చేస్తే మనం చులకన అవుతాంకాబట్టే నైర్రుతితో ఆటలాడకూడదు. గృహావరణం మొత్తంలో ఇతర అన్నిదిక్కులకన్నా నైర్రుతిలో బరువు ఎక్కువగా ఉండాలి. వాస్తులో 'బరువు'బాధ్యతలకుకూడా ఒక ఆర్డర్ ఉంటుంది. అందుకే మాస్టర్ బెడ్ రూమ్ నైర్రుతిలో ఉండాలంటారు. దాంతో పట్టెమంచమో, ఇనుపమంచమో కంపల్సరీగా అక్కడ చేరి నైర్రుతి బరువును పెంచితీరుతుంది. అదే రూములో అలవికాని బీరువా పెట్టుకుంటారు. నైర్రుతి అనగానే మెట్లు అక్కడే కట్టుకుంటారు. తమాషా ఏమిటంటే ఓవర్‌హెడ్ టాంక్‌కూడా నైర్రుతిలోనే కట్టుకుంటారు. ఇండిపెండెంట్ ఇళ్లలో భూమ్మీద నైర్రుతిలో ఓవర్‌హెడ్ కట్టుకుంటారు. ఇదంతా నైర్రుతి బరువు పెంచడానికే. నైర్రుతి తర్వాత బరువు ఎక్కువగా ఉండవలసింది ఆగ్నేయంలోనే. సాధారణంగా ఆగ్నేయంలో కిచెన్ ఉంటుందికాబట్టి పొయ్యి మొదలుకొని పోపుడబ్బావరకు వంటసామాగ్రి అక్కడే ఉంటుంది. ఇందువల్ల ఆగ్నేయంలో బరువు సహజంగానే పెరుగుతుంది. ఆగ్నేయంలో కొన్ని ఇళ్లలో టాయిలెట్లు ఉంటాయన్నదికూడా గమనించాలి. తూర్పుముఖం ఇళ్లకు సాధారణంగా ఆగ్నేయంలోనే మెట్లు ఉండాలి; ఉంటాయికూడా.

తర్వాత బరువురీత్యా చెప్పుకోవలసింది వాయువ్యం. వాయువ్యంలో పిల్లల బెడ్‌రూములు ఉండాలి. బెడ్ రూము అంటే బరువులతో కూడుకున్న వ్యవహారమేకదా. అయితే, వాయువ్యం బెడ్‌రూముల్లో నైర్రుతి, ఆగ్నేయాల్లోకన్నా బరువు తక్కువగా ఉండాలి. వాయువ్యంలో టాయిలెట్ల నిర్మాణం చేస్తారు. ఇక ఈశాన్యం చూస్తే సాక్షాత్తుగా శివుడు దిగివచ్చినా బాబోయ్...బరువు అని అనేట్టున్నారు. అందుకు దేవుడి మండపాలుకూడా డైటింగ్ చేస్తుంటాయి. ఈశాన్యం ఎంత బరువు తక్కువగా ఉంటే ఇంటికి, ఒంటికి అంత మంచిది. ఈ దిక్కుల్లో ఎంత ఖాళీ ఉంటే అంత శ్రేయస్కరం. అందుకే ఇంటి మొత్తంలోనూ ఈశాన్యం చూడడంతోపాటు ఇంటిలోని గదిగదికీ వాస్తుప్రకారం ఈశాన్యంలో బరువులు తగ్గిస్తున్నారు. చివరికి ఈశాన్యంలో చీపురుకట్టకూడా బరువైపోయింది. ఈశాన్యంలో బెడ్‌రూములు లేకుండా చేసుకోవడం ఉత్తమం. గదులన్నింటిలో ఈశాన్యం 'డైటింగ్' చేసి బరువు పోగొట్టుకుంటున్నది. ఈశాన్యం దిక్కును చూస్తేనే 'లెస్ లగేజీజ్ మోర్ కంఫర్ట్' అన్నమాట గుర్తొస్తుంది.

ఒక్కముక్కలో చెప్పాలంటే ఉచ్చం అంతా బరువు తక్కువగా ఉండాలి. అందుకే ఈశాన్యం బరువు తక్కువగా ఉండాలి. నీచం అంతా బరువు ఎక్కువగా ఉండాలి. ఉదాహరణకు నైర్రుతి గది బరువు ఎక్కువగా ఉండాలి. వాస్తు వెనక ఉన్న ప్రధానసూత్రం ఇదే.

వాస్తుబ్రహ్మ
టి.ఎస్. నారాయణరావు

చీకట్లో గదిగదికీ తిరగటం మొదలెట్టాను. ఎక్కడా ఎవరూ లేరు. ఎవరిని ఓదార్చను? ఇంత అలవిమాలిన అభిమానం ఎవరిమీద? ఈ అణచుకోలేని క్షోభ యెక్కడినుంచి పొంగింది?

"తప్పుకో, తప్పుకో, అంతా అబద్ధం! అంతా అబద్ధం!" అని పిచ్చివాడు అరిచాడు.

చూస్తే తెల్లవారుతోంది. మెహరాలీ ఇంత దుర్యోగసమయంలో కూడా యథాప్రకారం భవనం చుట్టూ తిరుగుతూ, తన అలవాటు ప్రకారం అరుస్తున్నాడు. 'బహుశా ఈ మెహరాలీ కూడా ఒకప్పుడు ఈ భవనంలో నివసించివుంటాడు. ఇప్పుడు పిచ్చివాడై బయటికి పోయికూడా ఈ పాషాణరాక్షసి మోహానికి ఆకృష్టుడై ప్రతిరోజూ ప్రత్యూషంలో ప్రదక్షిణాలు చేస్తున్నాడేమో!' హఠాత్తుగా అనిపించింది నాకు.

నేను తక్షణమే వానలో ఆ పిచ్చివాడి దగ్గరకు పరుగెత్తుకువెళ్లి, "మెహరాలీ! ఏదబద్ధం?" అని అడిగానతణ్ని.

అతడు నేనడిగినదానికి సమాధానం ఏమీ చెప్పకుండా, నన్నొక ప్రక్కకు త్రోసివేసి, అజగరం ఆహారం చుట్టూ ఆబగా తిరుగుతుండే పక్షిలాగా అరుస్తూ, ఆ భవనం చుట్టూ తిరగటం మొదలెట్టాడు. కేవలం తన శక్తికొద్దీ తనను హెచ్చరికగా వుంచుకోటానికి "తప్పుకో, తప్పుకో, అంతా అబద్ధం! అంతా అబద్ధం!" అని అరుస్తూవుంటాడు.

నేను ఆ గాలీ వానా మధ్య పిచ్చివాడిలా ఆఫీసుకు వచ్చి కరీంఖాన్‌ని-"దీని అర్థమేమిటో నాకు వివరించి చెప్పు" అని అడిగాను.

ఆ వృద్ధుడు చెప్పినదాని సారాంశం ఇది ఒకప్పుడు ఈ భవనంలో యెన్నో అతృప్తవాంఛలు; అలవిమీరిన సుఖభోగజ్వాలలు ఆలోడితమైనాయి. ఆ సకలహృదయజ్వాలల-ఆ సకలనిష్ఫలవాంఛల అభిశాపం వల్ల ఆ భవనంలోని ప్రతి శిలాఖండం క్షుధార్తమూ, తృషార్తమూ అయిపోయాయి. సజీవవ్యక్తి కనుక కనిపిస్తే అతణ్ని ఆశపెట్టి, బులిపించి, పిశాచాల్లాగా తిని పారేస్తాయి. ఈ భవనంలో మూడురాత్రులు నివసించినవారిలో ఒక్క మెహరాలీ మాత్రం పిచ్చివాడై బయటికి వచ్చిపడ్డాడు. ఇంతవరకూ ఎవరూ దానికి గ్రాసం కాకుండా తప్పించుకోలేదు.

"నేను ఉద్ధరింపబడే ఉపాయమేమీ లేదా?" అని అడిగాను.

"ఒక్క ఉపాయం మాత్రం వుంది. అది చాలా కఠినమైనది. మీకు చెపుతున్నానది. కానీ దానికి ముందు ఈ గుల్‌బాగ్‌లోని క్రీతదాసి అయిన ఇరానీరమణి పూర్వగాథ చెప్పటం అవసరం. అంత ఆశ్చర్యకరం, అంత హృదయవిదారకమైన సంఘటన ప్రపంచంలో యెన్నడూ జరగలేదు" అన్నాడు వృద్ధుడు. ■